నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం||. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను సజ్జన సాయిక్రిష్ణ తండ్రి సజ్జన ధర్మపురి ఇ.నెం.2-30, గ్రామం & మండలం పెంబి, జిల్లా నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. R0135437 తేది: 02-10-2023 రోజున మందపల్లి నుండి పెంబికు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడి పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్: 9391909017

**CHANGE OF NAME**

★I, ABDUL LATEEF Abdul Aziz, R/o. H.No. 5-11-51/31, Moulana Azad Nagar, Nirmal-504 106, T.S. Changed My Name to ABDUL LATEEF, S/o. Abdul Aziz.
NT-313036

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# కౌంటింగ్ హాల్ వద్ద 144 సెక్షన్

- అనుమతి ఉన్నవారుమాత్రమే రావాలి
- ఆదిలాబాద్ ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి



ఆదిలాబాద్‌లో కౌంటింగ్ కేంద్రం

ఎదులాపురం, డిసెంబర్ 2: కౌంటింగ్ హాల్ పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉం టుందని కౌంటింగ్ పాస్ ఉన్నవారికి మాత్రమే సెంటర్‌లోకి అనుమతి ఉందని జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో భాగం గా ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక టీటీడీసీ ప్రాంగణంలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. లెక్కిం పు ప్రక్రియ పూర్తి సజావుగా కొనసాగేందుకు జి ల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాలుగా ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రాంగణం ఒక కిలోమీటర్ చుట్టుపక్కల ప్రాం తం అంతా 144 సెక్షన్ కొనసాగుతుందన్నారు. అలాగే కౌంటింగ్ పూర్తయ్యే వరకు జిల్లా వ్యా ప్తంగా మద్యం షాపులు, బెల్ట్‌షాపులు నిర్వహించరాదన్నారు. కౌంటింగ్ హాల్ అనుమతి ఉన్నవారికి మాత్రమే కౌంటింగ్ హాల్ పరిసరాలకు రావాలన్నారు. కౌంటింగ్ హాల్ పాసులు ఉన్న ఏజెంట్లు సెల్‌ఫోన్లు, అగ్గి డబ్బా, ఇంకు బాటిల్, లాంటి వాటిని తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. అటు వైపు ఉన్న కేఆర్కే కాలనీ వాసుల కు స్థానిక మావల పోలీస్ స్టేషన్ మీదుగా తిరుమల పెట్రోల్ బంక్ ముందు రోడ్డును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కౌంటింగ్ అయిన తరువాత 24 గంటల వరకు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, పటాకులకు అనుమతి లేదన్నారు. ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు గుమిగూడి ఉండడానికి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ హాల్‌లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు సజావుగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.

### కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి...కలెక్టర్

స్థానిక టీటీడీసీ కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న అదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల అ సెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహు ల్ రాజ్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక టీటీడీసీ కేంద్రాన్ని సందర్శించి అధికారులకులు పలుసూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంలు లేకుండా చూడాలన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 2 : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు జిల్లాలో ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పోలింగ్ సామగ్రి, ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ నియోజకవర్గాల వారీగా అత్యంత పటిష్టమైన భద్రత మధ్య జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటిష్టమైన రక్షణ చర్యల్లో భాగంగా మూడంచెల భద్రత మధ్య అత్యంత సురక్షితంగా ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్‌లకు కేంద్ర బలగాలు, జిల్లా సాయుధ సిబ్బంది అనుక్షణం పహారా కాస్తున్నారని అన్నారు. ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు. రోడ్లపై ర్యాలీలు, పటాకులు కాల్చడంతో పాటు ఊరేగింపులు చేయరాదని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడవద్దని, వీధుల్లో పటాకులు కాల్చవద్దని తెలిపారు. పై నిబంధనలు ఏపార్టీ కార్యకర్తలు, అభ్యర్థులు ఉల్లంఘించినా ఎన్నికల కమిషన్‌కు రిపోర్ట్ పంపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రగతి బాటలో పల్లెలు

- రూ.2 కోట్ల 9 లక్షలతో అభివృద్ధి
- స్వరాష్ట్రంలో హస్నాపూర్ గ్రామంలో మెరుగుపడిన వసతులు
- సర్కారు సహకారంతో తీరిన గ్రామస్తుల సమస్యలు
- అభివృద్ధితో మారిన గ్రామ రూపు రేఖలు



హస్నాపూర్ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు

తాంసి, డిసెంబర్ 2: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయిస్తుండడంతో గ్రామాలు అభివృద్ధి బాటలో సాగుతున్నాయి. పల్లెల్లో పట్టణ స్థాయి వసతులు సమకూరుతున్నాయి. సమైక్య రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యంతో మండలంలోని హస్నాపూర్ అభివృద్ధిలో వెనుకబడింది. స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల ప్రగతికి ప్రాధాన్యం ఇచ్చింది. ఈ క్రమంలో గ్రామానికి విరివిగా నిధులు మంజూరు చేయగా, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్డు నిర్మాణం పూర్తయింది. అలాగే పల్లె ప్రకృతివనం, క్రీడా మైదానం ఏర్పాటుతోపాటు రూ.15 లక్షలతో వీధుల్లో సీసీ రోడ్లను నిర్మించడంతో గ్రామ రూపు రేఖలు పూర్తిగా మారాయి. రూ.28 లక్షలతో రైతువేదిక నూతన భవనానికి నిధులు కేటాయించడంతో పనులు వేగంగా జరిగి రైతుల సమావేశాలకు అనువుగా మారింది. అలాగే గ్రామంలో మురుగునీరు వీధిలోకి రాకుండా రూ.12 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. గతంలో గ్రామంలో ఎవరైనా కాలం చేస్తే చెరువు గట్లపైన దహన సంస్కారాలు చేసేది. రూ.12 లక్షలతో వైకుంఠధామం నిర్మించడంతో ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు చేపడుతున్నారు. డంప్ యార్డు రూ.రెండున్నర లక్షలు, సవారి బంగ్లా వద్ద రూ.5 లక్షలతో షెడ్ నిర్మాణం చేపట్టారు.

### మారిన పరిస్థితులు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది నిర్లక్ష్యం వల్ల హస్నాపూర్‌లో ఊహించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ మంజులా శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు సహకారంతో మండలంలోని గ్రామాల గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారు. గ్రామంలోని 8 వార్డుల్లో రూ.74 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామం, రైతు వేదిక, డంప్ యార్డ్ నిర్మించారు. దీంతో కాలికి మట్టి అంటకుండా ప్రజలు సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు.

### రూ.కోటీ 35 లక్షలతో చెక్ డ్యాం నిర్మాణం

వ్యవసాయ రంగ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరులను అభివృద్ధి చేస్తున్నది. సాగునీటి లభ్యత పెంచి చివరి ఎకరాకూ నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నది. వాగులు, వంకల్లో వృథాగా పోతున్న నీటిని నిల్వ చేసుకోవడంతోపాటు భూగర్భజలాలు పెంచడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున చెక్ డ్యామ్‌లు నిర్మిస్తున్నది. హస్నాపూర్ గ్రామంలో రూ.కోటీ 35 లక్షలతో చెక్ డ్యామ్‌ను నిర్మించారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లో నీరు పుష్కలంగా ఉంది. రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశమున్నది. చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతున్నాయి. చెక్ డ్యాంల కింద ఉన్న భూముల రైతులకు రెండు పంటలు పండుతున్నాయి. రైతులు సంతోషంగా ఉంటున్నారు.



హస్నాపూర్ గ్రామంలో రూ.కోటీ 35 లక్షలతో నిర్మించిన చెక్ డ్యాం

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



గతంలో ఎన్నడూ చూడనిఅభివృద్ధి ఈ ఐదేళ్ల కాలంలో గ్రామంలో జరిగింది. ఇంకుడుగుంతలు ఏర్పాటు చేశారు. రూ.కోటీ 35 లక్షలతో చెక్ డ్యామ్ చేయడంతో గ్రామంలో రెండు పంటలకు సరిప డా సాగునీరందుతున్నది. గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు మం జూరు చేస్తూ నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

- బోనగిరి నడిపెన్న, గ్రామస్తుడు, హస్నాపూర్

### దేశంలో ఎక్కడా లేని సంక్షేమం



దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నది. ఆంధ్ర పాలనలో ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నరు. కానీ స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇతర రాష్ట్రాల కూలీలకు ఉపాధి కల్పించే స్థాయికి రాష్ట్ర రైతన్నలు చేరుకోవడం గర్వకారణం.

- ముచ్చ రేఖా రఘు, వైస్ ఎంపీపీ, తాంసి

### అందరి సహాయంతోనే అభివృద్ధి



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామంటే సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రు లు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సహకారంతోనే సాధ్యమైంది. ప్రభుత్వం ప్రతినెలా పంచాయతీకి నిధులు విడుదల చేస్తున్నది. ఈ నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. గ్రామంలో పల్లె ప్రకృతి వ నం, వైకుంఠధామం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశాం. ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేస్తున్నాం.

- అలాలి జ్యోతి నర్సింగ్, సర్పంచ్ హస్నాపూర్